

## డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారి

## సాహిత్యం వివరాలు

| | | |
|---|---|---|
| 1. | అనుగ్రహ మాలామంత్రము | 35.00 |
| 2. | మాస్టర్ ఆర్.కె. లెటర్స్ - 1 | 75.00 |
| 3. | మాస్టర్ ఆర్.కె. లెటర్స్ - 2 | 90.00 |
| 4. | భగవద్గీత ఉపన్యాసాలు - 1 | 160.00 |
| 5. | భగవద్గీత ఉపన్యాసాలు - 2 | 160.00 |
| 6. | భగవద్గీత ఉపన్యాసాలు - 3 | 160.00 |
| 7. | భగవద్గీత ఉపన్యాసాలు - 4 | 160.00 |
| 8. | భగవద్గీత ఉపన్యాసాలు - 5 | 120.00 |
| 9. | ఆణిముత్యాలు - 1 | 150.00 |
| 10. | సావిత్రి ఉపన్యాసాలు - 1 | 130.00 |
| 11. | ఐశ్వర్యము యొక్క మానసికస్థితి | 180.00 |
| 12. | 2011 - మూడు విప్లవాలు | 25.00 |
| 13. | చేతనత్వ విజ్ఞానపు సంకేతాలు - ఆయుధాలు | 20.00 |


**ప్రతులకు :**

పి. సీతారాముడు, సమర్థ సద్గురు స్పర్శ ధ్యాన కేంద్రము, 19-3-13,
యర్రగోపువారి వీధి, సుంకర పద్దయ్యగారి రోడ్, భీమవరం - 534 201
ఫోన్ నెం. : 08816 - 234615


# చేతనత్వ విజ్ఞానపు సంకేతాలు - ఆయుధాలు




డా॥ ఎమ్. శ్రీరామకృష్ణ M.Sc., Ph.D.

చేతనత్వ విజ్ఞానపు సంకేతాలు - ఆయుధాలు

ఎడిటర్ : పి. సీతారాముడు

శ్రీ పార్థివనామ సంవత్సరం,
భాద్రపద పూర్ణిమ, ఆదివారం.
18.9.05

వెల : రూ. 20.00

ప్రతులకు :

పి. సీతారాముడు,
సమర్థ సద్గురు స్పర్శ ధ్యాన కేంద్రము,
19-3-13, యర్రగోపువారి వీథి,
సుంకర పద్దయ్యగారి రోడ్,
భీమవరం - 534 201
ఫోన్ నెం. : 08816 - 234615

పబ్లిషర్స్ :
విశ్వకర్మ పబ్లికేషన్స్, భీమవరం

ప్రింటర్స్
సాయి ఆఫ్‌సెట్ ప్రింటర్స్, భీమవరం

## విషయ సూచిక

| | |
|---|---|
| చేతనత్వ విజ్ఞానపు సంకేతాలు | 4 |
| చతుర్భుజ ధ్యానవిధానము | 28 |



గురు ప్రబోధం - 2

# చేతనత్వ విజ్ఞానపు సంకేతాలు - ఆయుధాలు


మాస్టరుగారి సాహిత్యము కొరకు ముందుగా పైకము పంపించుట ద్వారా /
సాహిత్యాన్ని ఖరీదు చేయుట ద్వారా ఈ పుస్తకం
వెలువడటానికి సహకరించిన పరిజనులు

| | | | | |
|---|---|---|---|---|
| 9.8.05 | 1. | శ్రీ జి.ఎస్. రాజు | విజయవాడ | 500.00 |
| 13.8.05 | 2. | శ్రీమతి బి. విజయశ్రీ | హైదరాబాద్ | 500.00 |
| 20.8.05 | 3. | శ్రీమతి కె. ఉషారాణి | హైదరాబాద్ | 1,000.00 |
| 28.8.05 | 4. | డా॥ కె. సుబ్బరామయ్య | భీమవరం | 1,000.00 |

Institute of Natural Dynamic Intuitional Awareness (INDIA)
సహజ సక్రియ ప్రజ్ఞా జాగరణ కేంద్రము, భీమవరం వారి సౌజన్యంతో

# చేతనత్వ విజ్ఞానపు సంకేతాలు

2001 మార్చి 25 వ తేదీన సప్తఋషి ఆశ్రమం, గుంటూరులో
మాస్టరుగారు ఇచ్చిన ఉపన్యాసము



## మాండూక్యోపనిషత్

ఓం భద్రం కర్ణేభిః శృణుయామ దేవాః భద్రం పశ్యేమాక్షభిర్యజత్రాః
స్థిరై రంగైస్తుష్టువాగ్ం సస్తనూభిర్ వ్యశేమ దేవహితం యదాయుః ॥
ఓం శాంతిః శాంతిః శాంతిః

ఓ దేవతలారా! మా చెవులు శుభమునే వినుగాక. యజ్ఞ కోవిదులమైన మేము మా కన్నులతో శుభమునే చూతుముగాక. మీ స్తోత్రములను గానముచేయు మేము పూర్తి ఆరోగ్యము బలములతో మాకు నియమితమైన ఆయుష్కాలము గడిపెదము గాక.

1. ఓమిత్యేతదక్షరమిదగ్ం సర్వం, తస్యోపవ్యాఖ్యానం,
భూతం భవద్భవిష్యదితి సర్వమోంకార ఏవ
యచ్చాన్యత్ త్రికాలాతీతం తదప్యోంకార ఏవ



ఈ దృశ్యజగత్తు అంతా కూడా ఓంకారమే. ఇంకా వివరించాలంటే భూత భవిష్యద్వర్తమాన కాలాలలో ఉన్నదంతా కూడా ఓంకారమే. ఈ మూడింటినీ అతిక్రమించినదేదైనా ఉంటే అది కూడా ఓంకారమే.

2. సర్వం హ్యేతద్ బ్రహ్మ, అయమాత్మా బ్రహ్మ,
సో యమాత్మా చతుష్పాత్

నిజంగా సర్వమూ బ్రహ్మమే. లోనున్న ఈ ఆత్మ బ్రహ్మమే. ఆత్మకు పాదాలు 4.

3. జాగరితస్థానో బహిః ప్రజ్ఞః సప్తాంగ ఏకోనవింశతి
ముఖః స్థూలభుగ్ వైశ్వానరః ప్రథమః పాదః

వైశ్వానరుడు మొదటి పాదం. విశ్వంలోని నరులందరి లక్షణమైన స్థూల శరీరస్థితికి ఇతడు ప్రతినిధి. జాగ్రదావస్థ ఇతనికి సంచారస్థానం. బాహ్యవిషయాలను మాత్రమే ఇతడు గ్రహిస్తాడు. 7 అవయవాలు, 19 నోళ్లు గల ఇతడు స్థూల విషయాలను అనుభవిస్తాడు.

4. స్వప్నస్థానోఽంతః ప్రజ్ఞః సప్తాంగ ఏకోనవింశతి
ముఖః ప్రవివిక్తభుక్ తైజసో ద్వితీయః పాదః

రెండవది తైజసుడు (తేజోవంతుడు లేక మానసికస్థితి). ఇతనికి స్వప్నావస్థ సంచార స్థానం. కలలో చూచే విషయాలనే గ్రహించగలడు కనుక అంతర్ముఖమైన చేతన కలవాడు. 7 అవయవాలూ, 19 నోళ్లూ కలిగి ఇతడు సూక్ష్మ విషయాలను అనుభవిస్తాడు.

5. యత్ర సుప్తో న కంచన కామం కామయతే న
కంచన స్వప్నం పశ్యతి, తత్ సుషుప్తం సుషుప్త
స్థాన ఏకీభూతః ప్రజ్ఞాన ఘన ఏవానందమయో
హ్యానందభుక్ చేతోముఖః ప్రాజ్ఞస్తృతీయః పాదః

నిద్రించినపుడు ఏ కోరికలూ లేని స్థితి సుషుప్తి, గాఢ నిద్ర. ప్రాజ్ఞుడు (గ్రాహక లేక బౌద్ధికస్థితి) సుషుప్తిని సంచార స్థానంగా కలిగి ఉంటాడు. అన్ని అనుభవాలు అతనికి ఏకమైపోతాయి. చేతన లేక గ్రహణశక్తి అస్పష్టంగా నిలిచిపోతుంది. ఆనందమయుడై ఆనందాన్ని అనుభవిస్తూ అతడు స్పష్టమైన గ్రహణాలకు ద్వారంగా ఉంటాడు.

6. ఏష సర్వేశ్వర ఏష సర్వజ్ఞ ఏషోఽంతర్యామ్యేష
యోనిః సర్వస్య ప్రభవాప్యయౌ హి భూతానామ్

ఇదే అన్నిటికీ ప్రభువు, వాటి జ్ఞాతా, అంతర్యామీ, నియామకుడూ, కారణమూ, ఉత్పత్తీ, వినాశమూ అన్నీ ఇదే.

7. నాంతః ప్రజ్ఞం న బహిః ప్రజ్ఞం నోభయతః ప్రజ్ఞం
న ప్రజ్ఞాన ఘనం న ప్రజ్ఞం నా ప్రజ్ఞం అదృష్టమవ్యవ
హార్యమగ్రాహ్య మలక్షణ మచింత్య మవ్యపదేశ్య
మేకాత్మ ప్రత్యయసారం ప్రపంచోపశమం శాంతం
శివమద్వైతం చతుర్థం మన్యంతే స ఆత్మా స విజ్ఞేయః

ఈ నాలుగవది ఆంతరమైన చేతనకాదు, బాహిరమైన చేతన కాదు, రెండూ చేరిన చేతన కాదు, అస్పష్టమైన చేతనా మాత్రం కాదు, సమిష్టి చేతన కాదు, అచేతన కూడా కాదు, అది కనిపించదు, ఇంకొక దానితో సంబంధం పెట్టి చెప్పడానికి లేదు. దానిని మనస్సు గ్రహించలేదు. ఊహించశక్యం కాదు. గుర్తులు చెప్పి నిర్ణయించడానికి సాధ్యపడదు. వర్ణించ డానికి వీలులేదు. జాగ్రత్ స్వప్న సుషుప్తులు మూడింటికీ సామాన్యమైన ఒకే ఆత్మతత్వపు సారం అది. అన్ని వికారాలూ అందులో ఆగిపోతాయి. అదే శాంతం శివం అద్వైతం, అదే ఆత్మ. తెలుసుకోవలసింది అదే.

8. సోఽయమాత్మాధ్యక్షరమోంకారోఽధిమాత్రం పాదా
మాత్రామాత్రాశ్చ పాదా అకార ఉకారో మకార ఇతి

(పైన చెప్పిన) ఈ ఆత్మ ఓం అన్నది ఒక శబ్దంగా చెప్పినపుడు దానితో తాదాత్మ్యం చెప్పుకోవాలి. అది భాగాలతో ఏర్పడినదిగా చెప్పినపుడు ఆత్మ యొక్క పాదాలు ఈ భాగాలతో, ఈ భాగాలు పాదాలతో ఒకటిగా చెప్పుకోవాలి. ఓం భాగాలు అ, ఉ, మ అనేవి.

9. జాగరితస్థానో వైశ్వానరోఽకారః ప్రథమామాత్రా,
ఆప్తేరాదిమత్వాద్ వా, ఆప్నోతి హ వై సర్వాన్కామానా
దిశ్చ భవతి య ఏవం వేద



జాగ్రదావస్థ సంచారస్థానంగా గల వైశ్వానరుడు, ఓం కారంలో మొదటి అంశమైన అకారం. ఎంచేతనంటే రెండూ అంతటా వ్యాపించి ఉండేవే. రెండూ ఆది ఉన్నవే. ఇది తెలుసుకొన్నవాడు కోరినవన్నీ పొందగలడు. అందరిలో మొదటివాడు కూడా అవుతాడు.

10. స్వప్నస్థానః తైజస ఉకారో ద్వితీయా మాత్రా,
ఉత్కర్షా దుభయత్వాద్వా, ఉత్కర్షతి హ వై జ్ఞాన
సంతతిం సమానశ్చ భవతి, నాస్యాబ్రహ్మవిత్ కులే
భవతి య ఏవం వేద

స్వప్నావస్థ సంచారస్థానంగా గల తైజసుడు ఓంకారంలో 2 వ అంశమైన ఉకారం. ఎంచేతనంటే అవి రెండూ శ్రేష్టమైనవీ, మధ్యలో ఉన్నవీ కనుక. దీనిని తెలుసుకొన్నవాని జ్ఞానం వర్ధిల్లుతుంది. అందరికీ అతడు సమానుడవుతాడు. బ్రహ్మవిదుడు కానివాడు అతని వంశంలో జన్మించడు.

11. సుషుప్తస్థానః ప్రాజ్ఞో మకారస్తృతీయా
మాత్రా, మితేరపీతేర్వా, మినోతి హవా ఇదం సర్వ
మపీతిశ్చ భవతి య ఏవం వేద

గాఢనిద్ర సంచారస్థానంగా గల ప్రాజ్ఞుడు ఓంకారంలో మూడవ భాగమైన మకారం. ఎలాగంటే అవి రెండూ కూడా మిగతా వాటిని కొలత చూస్తాయి. వాటిని తమలో లీనం చేసుకుంటాయి. ఇది తెలుసుకున్నవాడు తన జ్ఞానంతో అన్నిటినీ కొలత చూడగలడు. అన్నిటినీ తనలో లీనం చేసుకోగలడు.

12 అమాత్రశ్చతుర్థోఽవ్యవహార్యః ప్రపంచోపశమః
శివోఽద్వైత, ఏవమోంకార ఆత్మైవ, సంవిశత్యాత్మ
నాత్మానం య ఏవం వేద య ఏవంవేద

అంశలు లేని (శబ్దరహితమైన) ఓంకారమే తురీయం, నాలుగవది. అది సర్వాతీత నిర్వికారమైన సత్త, పరమానందం, అద్వైతం. ఇలా ఓంకారమే ఆత్మ. దీనిని తెలుసుకున్నవాడు తన ఆత్మను (పరమ) ఆత్మలో లీనం చేసుకుంటాడు.

మానవజీవితము యొక్క చేతనత్వ విజ్ఞానం గురించి మాట్లాడుకుంటున్నాం. పదార్థ విజ్ఞానము కాదు, చేతనత్వ విజ్ఞానం.

❋ పదార్థ విజ్ఞానము అంటే పదముల కూర్పుతో నేర్చుకున్న జ్ఞానము.

-- పదము యొక్క అర్థము తెలిస్తే అది పదార్థం అవుతుంది.

ఈ పదార్థ విజ్ఞానాన్ని ఇప్పుడు ఉన్న మానవజాతి రకరకాలైనటువంటి భాషలతో అభివృద్ధి చేసుకుంది.

❋ భాషే పదార్థ విజ్ఞానం.

-- లాంగ్వేజ్, భాష లేకపోతే బాహ్యా వాక్కు ద్వారా జ్ఞానము యొక్క సంప్రేషణ, ట్రాన్స్‌మిషన్ జరగదు.

నేను చూస్తోన్న రంగుని నువ్వు కూడా చూడు అని నేను నీకు చెప్తే, నువ్వు ఆ రంగుని చూస్తావు. లేకపోతే అది ఎదురుగుండానే ఉంటుంది, నేను దాన్ని చూస్తూనే ఉంటాను, నువ్వు కూడా దాన్ని చూస్తూనే ఉంటావు, కాని నేను ఆ రంగుని చూడమంటున్నాను అనే భావన నీలో రాదు.

***ఈ భావన దేనివల్ల వచ్చింది?***

భాష వల్ల వచ్చింది.

అంటే వాడుతోన్నటువంటి పదాల యొక్క అర్థము మీకు తెలిసింది. పదార్థము అంటే మేటర్ కాదు.

చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. ఇది అర్థమైతేనే ఇందాక చదివిన మాండూక్యోపనిషత్ ఏదైనా బుర్రకెక్కుతుంది.

ఉకారము గురించి తెలిసున్నవాడి కులములో "అబ్రహ్మవిత్" బ్రహ్మజ్ఞానము లేనివాడు పుట్టనే పుట్టడు అని ఆ శ్లోకంలో అన్నాడు. మరి ఊ అంటూనే ఉన్నాంగా! చెప్పిన ప్రతీమాటకీ 'ఊ' కొడుతూనే ఉంటామాయే! మరి మనకే బ్రహ్మజ్ఞానం లేదు. ఇంక ఆ కులంలో బ్రహ్మజ్ఞానం లేనివాడు పుట్టకుండా ఎలా ఉంటాడు? అంచేత ఇది మీకు చాలా జాగ్రత్తగా అర్థమవ్వాలి.

❋ పదార్థ విజ్ఞానము అంటే మీకు తెలిసున్నటువంటి పదార్థ విజ్ఞానం గురించి వాళ్ళు మాట్లాడటం లేదు.

-- ఈ పదార్థ విజ్ఞానము ఎందుకూ పనికి రాని చిన్నపిల్లలు ఆడుకునే ఆటలవి.

పూర్వకాలంలో చిన్నపిల్లలు లక్కపిడతలతో ఆడుకుంటూ పెళ్ళిళ్ళు చేసేవారు. పెళ్ళిళ్ళే అవి. వంటలూ చేస్తారు, పిలుస్తారు, బొట్టుకాటుకలు పెడతారు. కొట్టుకుంటారు కూడా. కాని అది పెళ్ళి అనంగా మనం! కానీ పిల్లలకి?

✧ మన పదార్థ విజ్ఞానం ఋషుల యొక్క దృష్టిలో అంత కంటే హీనమైనది.

ఎంచేతంటే, ఈ లక్కపిడతల పెళ్ళిళ్ళ ఆటలో కనీసం యాక్చువల్ దానికి రెప్లిక ఉంది. పెద్దలు చేస్తున్న దాన్ని చూసి, కనీసం అలా చేయాలి అనేటటువంటిదైనా ఉంది. ఇక్కడ అసలు ఏమీ లేదసలు. ఋషుల యొక్క భావనకి దరిదాపుల్లో లేరసలు. అది మీరు చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోవాలి.

ꗄ మెటీరియల్ సైన్స్ గురించి అసలు వాళ్ళు మాట్లాడరు.

మెటీరియల్ సైన్స్ హేజ్ నో మీనింగ్.

***ఎందువల్ల అంటే,***

దే కెన్ క్రియేట్ మేటర్. పదార్థాన్ని సృష్టించగలిగే ఋషుల దృష్టిలో ఈ సైన్సుకి అర్థం లేదు. మీ పిచ్చి అంతే అది.

❋ గాలిలోంచి బంగారపు కోట కట్టగలిగే వాడికి నీ పదార్థం ఎందుకు?

మీకు చాలా గొప్పది కావచ్చు. పిల్లవాడికి వాడి ప్లాస్టిక్ కారు చాలా గొప్పది కావచ్చు. తండ్రి నవ్వుకుంటాడు. వాడు చాలా జాగ్రత్తగా ఆ ప్లాస్టిక్ కారుని అటక మీద పెట్టి తాళం వేస్తాడు.

ముందు మన ఈ చేతనత్వం యొక్క నీచత్వాన్ని మనం అర్థం చేసుకోవాలి. అది అర్థమయితే తప్ప అసలు ఇందులోకి మీరు రాలేరు. అదే చాలా గొప్పది అనుకుంటూ దీంట్లోకి మీరు రాలేరు, అసంభవం అది. దాని కోసం ఇది చెప్పేది.



అంచేత ఇక్కడ పదార్థము అనేటటువంటి మాట వాళ్ళు చాలా చాలా హై స్థితిలో వాడుతున్నారు.

❋ పదముల యొక్క అర్థమును తెలిసి వాడుట. అదీ పదార్థము అంటే.

మహాభారతం బుక్ తీసుకురా అన్నామనుకో, ఆ మహాభారతం టైటిల్ చదవటం రాకపోతే, ఆ అక్షరజ్ఞానం లేకపోతే మహాభారతం బుక్ తేలేవు. అంటే మహాభారతం అనే పదార్థం ఏ సైజులో ఉంటుందో తెలియాలి కదా!

ఇటుక ముక్క తీసుకురా అంటే కాగితం ముక్క తీసుకురాం కదా! ఇటుక అనేసరికల్లా ఎలా ఉంటుందో మనకి ఒక కాన్సెప్ట్ ఉంది. అర్థమవుతోందా!

అంచేత పదార్థము అనేసరికల్లా ఏం తెలుస్తుంది మీకు? త్రీ డైమన్షనల్ వరల్డ్‌లో, దేశము, కాలములో ఒక రూపము సహజంగానే మీకు ఏర్పడుతుంది.

❋ పదార్థము అనే నామానికి కచ్చితంగా ఒక రూపం ఉంటుంది.

ఇవి రెండూ కలిసివుంటాయి.

-- <u>రూపము పోయినా, పదార్థము పోదు.</u>

మేటర్ కెన్ నైదర్ బీ క్రియేటెడ్, నార్ డిస్ట్రాయిడ్. సైంటిఫిక్ రూల్ అది.

కాని ఆ సైంటిఫిక్ రూల్స్‌లో ఆ మహా

మూర్ఖులు పదార్థం గురించి మాట్లాడుతున్నాం అనుకుంటున్నారు.

సైంటిస్టులు కెన్ నెవర్ బికమ్ ఫిలాసఫర్స్, లీవ్ ఎలోన్ రెలిజియనిస్ట్స్.

శ్రీ సైంటిఫిక్ రెలిజియన్ ఒక భ్రమ.

-- అసలు అర్థం లేదది. నువ్వు రెలిజియన్‌ని నీచస్థితికి దిగజారుస్తున్నావు.

-- వైజ్ఞానిక ఆధ్యాత్మికత కాదు మనకు కావలసింది.

చాలా జాగ్రత్తగా మీరది అర్థం చేసుకోండి. చాలా చాలా గందరగోళాలున్నాయి. తెలియని వాళ్ళతో వచ్చినటువంటి గొడవ ఇది. తెలుసుకోవాలంతే.

నన్ను ఫోన్‌లో అడుగుతూ ఉంటారు, "క్రిందటి సంవత్సరం చేసినట్టే ఈసారి కూడా ఉగాది చేసేద్దామా మాష్టారు!" అని. నేను చాలా కన్‌ఫ్యూజ్ అయిపోతాను.

**ఎంచేతంటే,**

క్రిందటి సంవత్సరం చదివిన క్లాసే నేను చదివేదా అని ఎవరైనా అడిగేడనుకోండి, క్రిందటి సంవత్సరం ఎనిమిదో క్లాసు చదివాడు, ఈ సంవత్సరం కూడా అదే చదివేదా అని అడిగితే వాడ్ని ఏమంటారు మీరు?

కాని అదే ప్రశ్న స్పిరిట్యువలిజమ్‌లో వేసి, అందులో ఉన్న మూర్ఖత్వం అర్థంకాకపోతోందే, అది మీరు అర్థం చేసుకోవాలి.

✧ ఇట్ కాన్ట్ బీ ద సేమ్.
అసంభవం అది.

కాలేజీలో సిలబస్ రోజు రోజుకి మారుతుంది. అంతేగాని ఇవాళ ఎ,బి,సి,డి నేర్చుకుంటే రేపు ఏం నేర్చుకుంటాడు? మళ్ళీ ఎ బి సి డీ లే నేర్చుకోడు. ఇ,ఎఫ్,జి నేర్చుకుంటాడు. నేర్చుకోకపోతే?

✧ ఆధ్యాత్మికత పేరులో జరుగుతోన్నటువంటి తప్పు అది.

అందుకే గురువుగారు వీళ్ళకి చాలా మంచి పేరు పెట్టారు, "ప్రచ్ఛన్న నాస్తికులు".

✧ వీళ్ళు నాస్తికులే, కానీ ఆస్తికులు అనే పేరుతో వెళుతున్నారు. ద ఎంటైర్ రెలిజియస్ కమ్యూనిటీ అంతే అది.

ముందు ఇది అర్థం చేసుకోండి.

శ్రీ మిమ్మల్ని ఈ బేసిస్ మీద నుంచి ఎవరూ షేక్ చేయకూడదు. మిగతా వాళ్ళు ఆస్తికత అంటే ఏం చెప్తున్నారు అని మీరు కన్‌ఫ్యూజ్ అవకూడదు.

పదార్థము గురించి చెప్తున్నాను.

❋ పదముల యొక్క అర్థమును తెలుసుకొనే విజ్ఞానము, పదార్థ విజ్ఞానము. దానికి ఆరు అంగాలు ఉన్నాయి.

-- శిక్ష, వ్యాకరణము, ఛందస్సు, నిరుక్తము, జ్యోతిషము, కల్పము.



***ఈ ఆరు అంగాలు దేనికున్నాయి?***

పదముల యొక్క అర్థము తెలుసుకొనుటకు ఉపయోగిస్తాం.

ఈ ఆరు అంగాలు అసలు మనం ఉపయోగించటం లేదు. అంచేత మనకి పదార్థ విజ్ఞానము రాదు.

ఈ పదార్థ విజ్ఞానము తెలియనటువంటి వ్యక్తులు, ఆధ్యాత్మికత గురించి తెలిసీ తెలియని పదాలు వాడి ఆర్టికల్స్ వ్రాసేస్తూ వుంటే, అది చదివి డిస్కస్ చేసుకుంటాం.

డిస్కస్ చేస్తున్నవాడికీ బుద్ధిలేదు,
వ్రాసినవాడికీ బుద్ధిలేదు,
ప్రింట్ చేసినవాడికీ బుద్ధిలేదు,
చివరికి అందరికీ ఏం లేదు?

ఒకటి గ్యారంటీగా లేదు, ఏ ఒక్కటీ తెలిస్తే అన్నీ తెలుస్తాయో, ఆ బుద్ధి లేదు. ధియోయోనః ప్రచోదయాత్. గాయత్రీ మంత్రము ఆ బుద్ధిని కోరుకుంటోంది.

❋ అంచేత పదము యొక్క అర్థము ఎప్పుడైతే నీకు తెలుస్తుందో, నువ్వు ఉచ్చారణ చేసిన పదము కచ్చితంగా భౌతిక స్వరూపము దాలుస్తుంది.

అదే ఋషుల యొక్క శాపాలుకాని, వరాలుకాని. కాని దానికి నువ్వు ఋషివి కావక్కర్లేదు. ఋషుల ఆశ్రమంలో ఆడుకొంటోన్న పిల్లలు కూడా అది చేయగలరు.

తండ్రి మెడలో చనిపోయినటువంటి పాము వేశాడని చిన్న కుర్రవాడికి చెప్పారు. ఏమన్నాడు వాడు? "ఎవడైతే నా తండ్రి మెడలో చనిపోయినటువంటి ......"

ఎవడేశాడో కూడా తెలీదు వాడికి.

"ఎవడైతే నా తండ్రి మెడలో చనిపోయిన పాము వేశాడో, వాడు తక్షకుడు కాటు వల్ల ఏడవ రోజున చనిపోతాడు."

ఇంక ఆ ఋషి ఆ మాటని వెనక్కి తీయలేకపోయాడు.

❋ పదము పదార్థముగా మారే విజ్ఞానము అంటే అది. ఈ మేటర్ ఎందుకింక?

-- వాడు అన్నాడక్కడ, ఫినిష్ అంతే. ఇంక ఎవడూ ఏం చేయలేకపోయాడు దాన్ని.

కానీ వాడు ఋషి కాదు.

***ఎందుకు వాడు ఋషి కాదు అంటే,***

అంబరీషుడికి దూర్వాసముని శాపం ఇచ్చాడు. కాని అది మానవజాతికి వరంగా మారింది. మీకు కథ తెలుసుకదా! అంచేత ఋషులు కనుక శాపం ఇస్తే అది వరమే.

కాని వీడు శాపం ఇస్తే మానవజాతికి దౌర్భాగ్యం వచ్చింది, కలి వచ్చింది. వీడు ఋషి కాదు. మీకు పదార్థవిజ్ఞానములో ఆ తేడాలు అర్థమవ్వాలి.

***అంచేత కలి ప్రవేశం అంటే ఏంటన్నమాట?***

మీ మాటలు అర్థవంతంగా ఉండవు.

- మన మాటలు ఎన్ని అర్థవంతంగా ఉన్నాయో ఆలోచించండి!

తండ్రి "ఒరేయ్ నిన్ను చంపేస్తానురా" అంటాడు. నిజంగా చంపటం మొదలెడితే? చంపడుగా! కానీ మాట?

- కలిప్రవేశం అంటే ఏమిటో మీరు అర్థం చేసుకోండి. అప్పుడు పదార్థ విజ్ఞానం మీకు అర్థమవుతుంది.

అప్పుడు అసలు ఏ మాటలు వీళ్ళు మాట్లాడుతున్నారో, ఎంత అర్థరహితమైన మాటలు ఆధ్యాత్మికత ముసుగులో నడుస్తున్నాయో మీకు అర్థమవుతుంది, దాన్ని కరెక్ట్ చేయగలమేమో ప్రయత్నించండి.

- కానీ నువ్వు ప్రపంచాన్ని కరెక్ట్ చేయలేవు.

గాడాంధకారం ఉంది. అమావాస్య రోజు. గురువుగారి దగ్గరికి ఒకడు అడవికి వెళ్ళాడు. ,మళ్ళా వెనక్కి తిరిగి వెళ్ళాలి. ఇప్పుడులాగ మరి ఈ రోడ్సు, రోడ్ల మీద నియాన్ లాంప్స్ అవీ ఇవీ ఏం లేవు. గాడాంధకారం. సరే వెనక్కి తిరిగిరావాలి, దారి కన్పించాలి అంటే ఒక లాంతరిచ్చాడు.

"ఇన్ని మైళ్ళ దూరానికి ఈ లాంతరు వెలుతురు సరిపోతుందా?" అని ఎప్పుడైనా అడుగుతామా మనం? తీసుకొని వెళ్ళొచ్చా?

ఎందుకు వెళ్ళొచ్చు?

- ప్రతీ అడుగుకీ నెక్స్ట్ మీకు కనిపిస్తూనే ఉంటుంది.

ప్రఖరమైన తేజస్సుతో సూర్యుడు ఉదయిస్తే, కారు హెడ్‌లైట్స్ కూడా వాడికి వెలుగుతోన్నట్టు తెలియదు, అది వేరే విషయం. కానీ గాడాంధకారం ఉంటే కారు హెడ్‌లైట్స్ బ్రహ్మాండమైన వెలుతురిస్తాయి. ఉదాహరణ అర్థమౌతోందా?

అంచేత మనకి ఋషిత్వం వచ్చేసి, ప్రపంచంలో ఉన్నటువంటి అజ్ఞానాంధకారాన్నంతా మనం పొగొట్టగలమా లేదా? దాని గురించి మనకి అనవసరం.

- తరవాత ఏ అడుగు వెయ్యాలో తెలిసేటటువంటి జ్ఞానం మనకుంటే, ఆ వెలుతురు మనకి ఉంటే చాలు.

కానీ అడివిలో వెళుతున్నాం, ఇక్కడ ఆ వెలుగుతో మీకు క్లీన్‌గా కనిపించింది. అంచేత ఇక్కడ ఉన్నటువంటి చిన్న పాచ్‌ని చూసి, అడివిలో మొత్తమంతా మైదానమే అన్నాడనుకోండి, "ఇంక పరిగెట్టు, స్టార్ట్, అంతా మైదానమే" అని పరిగెడితే ఏమవుతుంది? తరవాత వాడు అన్‌కాన్స్యస్ అయిపోవటమో ఏదో జరుగుతుంది.

అలాంటి వాళ్ళ చేత ఆధ్యాత్మికత మీద పుస్తకాలు వ్రాయబడుతున్నాయి. ఏమవుతాయి ఆ పుస్తకాలు చదివితే?



కాని మనకి తెలిసిన ఒక అడుగు ముందుకు వేయగలం. మనకి ఆ ఒక అడుగే తెలుసు. చాలు!

ముందు ఆ ఒక అడుగు వేయి.

**అప్పుడేమవుతుంది?**

రెండో అడుగు మీకే తెలుస్తుంది.

అంచేత పరిపూర్ణమైన జ్ఞానం మనకు ఉందా, లేదా? ఆ మీమాంసలో పడకండి మళ్ళా. ఇప్పుడు మనం వేయవలసినటువంటి అడుగు వేయటానికి మనకి స్పష్టమైనటువంటి అవగాహన ఉందా?

ఉంది. దటీజ్ ఎనఫ్.

- ఆ అడుగు వేసేశాక, క్రిందటి సంవత్సరం వేసిన అడుగే మీరు ఇప్పుడు వేస్తున్నారు అంటే అర్థమేంటి?

ఇదీ ఆధ్యాత్మికత, ఆధ్యాత్మికత ముసుగులో ఉన్న సాధనలు. ఈ ఫూలిష్‌నెస్ కంటిన్యూ అవుతోంది. మరి దాన్ని మీరు ఎన్నాళ్ళు కంటిన్యూ చేస్తారు?

- అందుకే ఆధ్యాత్మిక జగత్తులోకి వచ్చిన వాడు చివరికి నిరాశ చెంది దీన్ని వదులుతాడు.

వదలక ఏం చేస్తాడు?

చాలా పెద్ద యూనివర్సిటీ అని ఎడ్మిషన్ తీసుకున్నాడు. అక్కడ టీచింగ్ ఫ్రెంచ్ భాషలో ఉంటుందని తరవాత తెలిసింది. వీడికి ఫ్రెంచ్ రాదు. యూనివర్సిటీ చాలా గొప్పదే. ఏం లాభం, భాష తెలీదు.

- చేతనత్వ విజ్ఞానం!

**ఆధ్యాత్మికత అంటే**

<u>ద టెక్నాలజీ ఆఫ్ కాన్స్యస్‌నెస్.</u>

మరి ఇప్పుడు మనం ఏం చేస్తున్నాం? కాన్స్యస్‌నెస్ గురించి మాట్లాడటం లేదు.

చాలా జాగ్రత్తగా రెండిటికీ ఉన్న తేడా అర్థం చేసుకోండి.

ఇంత వరకు మానవజాతి నేర్చుకున్న సమస్త విద్య కూడా చేతనత్వ విజ్ఞానం కాదు. బయటకి కనిపిస్తోన్న వస్తువుల గురించి వీడు కనిపెట్టగలిగేది కనిపెడుతున్నాడు.

- వీడి గురించి వీడికేమీ తెలీదసలు. హీ డజన్ట్ నో ఎనీథింగ్ ఎబౌట్ హిమ్‌సెల్ఫ్.

-- ఏ చేతనత్వం అయితే దీన్నంతా దర్శిస్తోందో, దీన్ని అనుభూతి చెందుతోందో, దాని గురించి అసలు వాడికేం తెలీదు.

-- అది ఉందని కూడా తెలీదు.

-- ఈ శరీరం వాడు అనుకుంటున్నాడు. ఏదైనా శరీరానికి బాధొస్తే నాకు బాధ వచ్చిందంటాడు.

-- అసలు దారిలోనే లేం మనం.

సైన్స్ అంటే ఏమిటో మీకిప్పుడు అర్థమైందా? ఋషులు చెప్పేటటువంటి సైన్స్ జోలికి అసలు మనమింకా వెళ్ళలేదు.

**ఋషులు ఏం సైన్స్ గురించి చెప్పున్నారు?**

❋ పదము పదార్థంగా మీరు మార్చుకోవచ్చు. యూ అట్టర్ ఎనీ వర్డ్.

సైంటిస్ట్ చెప్తాడు, డాక్టరు చెప్తాడు, వీళ్ళకి పిల్లలు పుట్టరు అని.

"పుడతాడు" అంటాడు వీడు.

ఇంకక్కడ ఈ సైన్స్ ఏం చేస్తుంది?
ఏమయినా చేయగలదా?
ఎలా జరిగిందది?

అదీ పదార్థవిజ్ఞానము అంటే.

మీకు పదార్థ విజ్ఞానము రాదు. పదార్థం గురించి రెండు మూడు ముక్కలు తెలుసు. అది కూడా పూర్తిగా తెలీదు. దానికి సైంటిస్టులు అని మీసాలు తిప్పి, వాళ్ళు చాలా గొప్పవాళ్ళు అని వాళ్ళ వెనకాతల చెక్క భజనగాళ్ళు కొంతమంది చేరితే, ఆధ్యాత్మికత ఇలా భ్రష్టు పడుతుంది.

అది చెప్పటానికి మీకు ఆ దమ్ము ఉండాలి. "మీరు మీ ఫీల్డ్‌లో గొప్పవాళ్ళే, మేం కాదనం. కాని మీరు దేని గురించి మాట్లాడాలో దాని గురించి మాట్లాడండి!"

నేను న్యూక్లియర్ ఫిజిసిస్టని, ఎకానమిక్స్ అంటే దేశాన్ని ఇలా రన్ చేయాలి అన్నాడనుకో వాడు, వాడ్ని ఏమంటాం మనం? వెర్రాడు అంటాం.

❋ స్పిరిట్యువలిజమ్ గురించి మాట్లాడదగిన వ్యక్తులు ఎవరు అంటే,
ఋషులు మాత్రమే! ఓన్లీ సేజెస్.

మిగతావాళ్ళు నాకు ఇలా అన్పిస్తోంది అనొచ్చు. కానీ అది ట్రూత్ కాదు.

**మరి నువ్వు ఋషివి ఎప్పుడైనట్టు?**

నువ్వు అన్నది జరిగితే.

అంత వరకు నువ్వు ఋషివి కాలేదు. అంత వరకు నీకు దాని గురించి మాట్లాడే హక్కు లేదు. ఇది గుర్తుంచుకోండి.

❋ కాని అన్నది జరిగితే మీరు ఋషిమయ జీవితం వైపు వెళుతున్నారు. ఇంకా మీరు ఋషి అవలేదు.

**చిన్న కుర్రాడు ఏం చేశాడు?**

కలిని 36 సంవత్సరాల పాటు అబెయెన్స్‌లో పెట్టినటువంటి రాజుని వాడి మాటతో చంపేశాడు. అంచేత అలాంటి మాటలు ఉపయోగిస్తే ఏం లాభం?

కాని తేడా అర్థమవుతోందా? అంచేత చాలా క్లారిటీ ఉండాలి థాట్స్‌లో.

❋ పదార్థ విజ్ఞానము, పదము పదార్థంగా మారే విజ్ఞానానికి చేతనత్వం బేసిస్.

ఉదాహరణకి ఎదురుగుండా ఉన్న ఆ అక్షరాలు పసుపు గుడ్డ మీద ఎర్రని అక్షరాలు వ్రాశారు. ఇది అందరికీ ఒకలాగే కన్పిస్తుంది. తెలుగు వచ్చిన వాడికైనా, రాని వాడికైనా అలాగే కన్పిస్తుంది.

తెలుగు వచ్చిన వాడిని పసుపుగుడ్డ మీద వ్రాసిన ఎర్ర అక్షరాలు చదవండి అంటే నా వైపు చూడవు. ఆ గుడ్డ వైపు చూస్తావు. ఎంచేత? మీకు పసుపు గుడ్డ అంటే ఏమిటో, ఎర్రని అక్షరాలు అంటే ఏమిటో తెలుసు.

ఎర్రగుడ్డ మీద పసుపు అక్షరాలు చదవండి అంటే కచ్చితంగా మీరు దాన్ని చదవరు. మీకు అది కనిపించటం లేదా? కనిపిస్తోంది. కాని అక్కడ ఎక్కడ తలక్రిందులైంది? రంగులు తలక్రిందులయ్యాయి.

కాని తెలుగు రానివాడు ఒకడున్నాడనుకోండి. వాడికి ఆ గుడ్డ ఆ గుడ్డలా కనిపించదా? ఎరుపురంగు ఎర్రగా కనిపించదా? కాని వాడికి కనిపిస్తోంది, నాకూ కనిపిస్తోంది. కాని చెప్పిన మాటలు తెలుగు వచ్చిన నాకు అర్థమౌతోంది, తెలుగు రానివాడికి అర్థం కావటం లేదు.

ఒకటి పదార్థము, ఇంకొకటి దర్శనము.

మీకు ఆ తేడా అర్థమైందా?

✧ దర్శనం ఒకటే అందరిదీ. దానికి భాషతో సంబంధం లేదు.

మీకు పసుపు పసుపురంగుగానే కనిపిస్తుంది, ఎరుపు ఎరుపురంగుగానే కనిపిస్తుంది, ప్రతీది ఏది ఎలాగవుందో అలాగే దర్శనం ఇస్తూవుంటుంది.



❋ కాని భాష తెలియకపోతే దర్శనము విజ్ఞానం అవదు.

-- విజ్ఞానం అంటే పంచేంద్రియాల ద్వారా లభించిన జ్ఞానము మాత్రమే.

✧ పంచేంద్రియాలకి అవతలగా ఉన్న దాన్ని సైంటిస్ట్ అర్థం చేసుకోలేడు.

కాని వాడికీ ప్రేమ అంటే ఏమిటో తెలుసు. కరుణ అంటే ఏంటో తెలుసు. వాడ్ని లేబరేటరీలో క్రియేట్ చేయమను!

❋ అంచేత సైన్స్ ఎక్కడ ఆగుతుందో అక్కడ దర్శనం స్టార్టవుతుంది.

ఆ దర్శనాన్ని 5 ఇంద్రియాలతో పట్టుకుని నువ్వు అర్థం చేసుకోవటానికి నీకు లాంగ్వేజ్ కావాలి.

❋ లాంగ్వేజ్ లేకపోతే దర్శనం ఉంటుందికాని, జ్ఞానం ఉండదు.

అంటే పదార్థం ఉంటుంది, దర్శనం ఉంటుంది, కాని అది ఇది అని తెలియదు.

పసుపు గుడ్డ తీసుకురా అని తెలుగులో చెప్తే ఇంగ్లీషువాడు ఏం చేస్తాడు? హిహిహీ అంటాడు. లేకపోతే ఓఓహో అని ఒక వెర్రి నవ్వు నవ్వుతాడు. కదా!

కానీ దర్శనం ఉందా లేదా వాడికి?

కానీ ఈ 5 ఇంద్రియాలు ద్వారా వచ్చినటువంటి జ్ఞానము ప్లస్ దర్శనము,

❋ ఈ రెండూ ఎందుకున్నాయంటే, ధర్మం ఉంది కనక, రెలిజియన్ ఉంది కనక.

ధారయతీతి ఇతి ధర్మః అది చాలా జాగ్రత్తగా గుర్తుంచుకోండి. ధారణ చేసేది ధర్మం. అది ఎరుపు రంగు ధారణ చేసింది, ఇంకొకటి పసుపు రంగు ధారణ చేసింది.

పంకజము, పేర్లు పెట్టుకుంటారు. పంజకము అంటే పద్మము. తప్పేముంది అందులో! కాని పంకజం అంటే నిజంగా అర్థం తెలిస్తే ఆ పేరు పెట్టుకోరు. పంకజం అంటే బురదలోంచి పుట్టింది అని.

***కాని ఆ పేరు ఎందుకు నువ్వు పెట్టుకున్నావు?***

నీ ఉద్దేశ్యంలో బురదలోంచి పుట్టానని చెప్పటం కాదు, నీ ఉద్దేశ్యం నువ్వు పద్మము అని. కదా!

కాని పంకజము అనే దానికి పద్మానికి సంబంధం లేదు. పద్మము కూడా పంకజమే. బురదలో పుట్టిన పురుగు కూడా పంకజమే. బురదలోంచి ఏది పుడితే అది పంకజం.

***కాని మనమేం చేశాం?***

కళ్లకి గంతలు కట్టేసుకుని, కొన్ని పదాలకి మనం ఇచ్చుకున్న అర్థం మాత్రమే స్వీకరిస్తాము అనే పరమ మూర్ఖత్వంతో ఈ మూడు పదాలు గంగలో దిగాయి.

సైన్స్ - ఫిలాసఫీ - రెలిజియన్.

రెలిజియన్ ఈజ్ యూనివర్సల్.

ధర్మము నిత్యము, శాశ్వతము, సనాతనమైనది. అది మారదు. యూ కెనాట్ చేంజ్ ఇట్. దాన్ని మార్చలేవు నువ్వు.

❋ ఏది మారదో, ఏది నిత్యమైనదో, ఏది శాశ్వతమైనదో దాన్ని తెలుసుకోవటానికి చేసే ప్రయత్నాలన్నీ కూడా ధార్మికమైనటువంటి ప్రయత్నాలు.

-- ఆ విధంగా సైన్స్ రెలిజియన్ వైపు వెళుతోంది.

***ఎంచేతంటే,***

ట్రూత్ అర్థం చేసుకోవటానికి ప్రయత్నం చేస్తోంది, సత్యాన్ని అర్థం చేసుకోవటానికి ప్రయత్నం చేస్తోంది.

ద డైరెక్షన్ ఈజ్ రైట్.

కాని సైన్స్ గురించి కొంచెం అవగాహన ఉన్నవాడికి తెలుసు, సైన్స్‌లో అబద్ధములు తప్ప, నిజాలు ఉండవు.

సైన్స్ ఈజ్ ఆల్వేజ్ రాంగ్.

ఏం చదువుతాం ముందు, డాల్టన్స్ థీరీ చదువుతాం. తరవాత ఏం చెప్తాం?

"డాల్టన్స్ థీరీ ఈజ్ రాంగ్."

తరవాత ఏం చదువుతాం, థామ్సన్స్ మోడల్. తరవాత ఏం చెప్తాం?



"థామ్సన్స్ మోడల్ ఈజ్ రాంగ్."

తరవాత భోర్స్ ఆటమిక్ థీరీ చదువుతాం. చదివాక ఏం చెప్తాం? "..........."

తరవాత ప్లాన్క్స్ థీరీ చెప్తాం, డీప్రోట్లీస్ థీరీ చెప్తాం. తరవాత ఏం చెప్తాం?

"అది తప్పు."

• అంచేత మీ సైన్స్ పుస్తకాల్లో ఉన్నది అంతా కూడా తప్పుల తడకలే. కాదా? దమ్ముంటే కాదని చెప్పమనండి!

కాని అక్కడ వాళ్ళకి క్రెడిట్ ఎక్కడ ఇవ్వొచ్చు అంటే, మనలాగ తప్పు చేశాం అని చెప్పుకోవటానికి సిగ్గుపడరు.

❋ ఇన్ దట్ వే దే ఆర్ గ్రేట్.

-- అంచేత కచ్చితంగా వాళ్ళు ఎప్పుడో ట్రూత్‌కి వెళతారు.

అంత వరకు కరెక్ట్ వాళ్ళు. కాని వాళ్ళు వ్రాసిన ప్రతీ పుస్తకం తప్పే.

తప్పు అయి తీరుతుంది, దటీజ్ వై దే ఆర్ డాక్టర్స్, పీహెచ్‌డీస్.

ఇది వరకు చెప్పింది తప్పని చెప్తేనే కదా పిహెచ్.డీ. వస్తుంది. ఈ పీహెచ్.డీ. వాడు చేసింది తప్పని ఇంకొకడు చెప్పాలి.

అంచేత ద మొత్తం సైన్స్ ఈజ్ నథింగ్ బట్ ఏ కామెడీ ఆఫ్ ఎర్రర్స్. కామెడీ అని ఎందుకు అనాలి అంటే ఆనందిస్తాం. కానీ చేసేది తప్పులే. ఇది అర్థం చేసుకోండి.

అంచేత సైంటిస్టులు అని ఫోజులు కొట్టనివ్వకండి ఎవ్వరినీ. కాని అవగాహన చేసుకుంటే ఇట్స్ ఓకె.

అంచేత విజ్ఞానము అంటే 5 ఇంద్రియాల ద్వారా మాత్రమే మీరు పట్టుకోగలిగేది.

ఈ 5 ఇంద్రియాలని దాటిన తరవాత కూడా ఒక ఉనికి ఉందని మనకు తెలుసు కదా! అది కచ్చితంగా సైన్స్ పరిధిలోకి రాదు.

❋ దేర్ ఫోర్ సైన్స్ కెన్ నెవ్వర్ అండర్ స్టాండ్ రెలిజియన్. అది అండర్‌స్టాండ్ చేసుకుంటే గుడ్డివాళ్ళు ఏనుగును పట్టుకున్నట్టే ఉంటుంది.

-- ఇట్ కెన్ నెవ్వర్ నెవ్వర్ నెవ్వర్ అన్డర్ స్టాండ్ రెలిజియన్.

❋ అండర్‌స్టాండ్ చేసుకుంటే నువ్వు సైన్స్ అని పేరు పెడుతున్నావు.
కాని అది సైన్స్ కాదు.

పేరు పెట్టుకో దానికేముంది! ఇది మీకు చాలా జాగ్రత్తగా గుర్తుండాలి.

• ఎంచేతంటే, సైంటిఫిక్ రెలిజియన్ అని ఇదొక రోగం వచ్చింది అందరికీ. ఆ రోగగ్రస్తులు మీరు కాకూడదు.

నాకు మిగతా వాళ్ళతో సంబంధం లేదు. మిగతా వాళ్ళతో నేనసలు వాదించదల్చుకోలేదు, వాళ్ళతో చెప్పనుకూడా. మీకు

అర్థమైతే చాలు. మీకు ఆ డిసీజ్ రాకూడదు. కేన్సర్‌కంటే గొప్పరోగం అది.

**ఎంచేత,**

కేన్సర్‌కి నువ్వు మందు కనిపెట్ట గలవు. కాని ఈ రోగానికి మందు లేదు. ఎంచేతంటే రెండూ కుదరవు.

ఉప్పుని తీపిగా చేద్దామని ఒకడు ప్రయత్నిస్తున్నాడు. చేస్తాడు. చేస్తే అప్పుడు దాన్ని ఉప్పు అనం. పంచదార అంటాం. నేను ఉప్పే అంటాను, కాని అది పంచదార అంటే ఎట్టా? నేను సైన్సే అంటాను, కాని అది రెలిజియన్ అంటే ఇలాగే ఉంటుంది మూర్ఖత్వం. ఆ పదాల యొక్క మూర్ఖత్వాన్ని అర్థం చేసుకోండి.

**ఇదంతా నేను ఎందుకు చెప్తున్నాను?**

చేతనత్వ విజ్ఞానం అంటే ఏమిటో మీకు అర్థమవ్వాలి.

❋ రెలిజియన్ డీల్స్ విత్ కాన్స్యస్‌నెస్.

✧ ఈ చేతనత్వము రెండింటి కలయిక వల్ల ఏర్పడుతుంది. ఒక ప్రక్క మేటర్, ఇంకొక ప్రక్క లైఫ్.

-- లైఫ్, మేటరు ఈ రెండూ కలుస్తే, వచ్చేది చేతనత్వం.

ఇవల్యూషను ఇటు మేటర్‌కీ లేదు, ఇటు లైఫ్‌కీ లేదు. చేతనత్వానికి ఉంది.

పరిణామక్రమం అని మనం అనుకుంటున్నామే, ఈ పరిణామ క్రమం ఇటు పదార్థానికి లేదు. ఇటు లైఫ్‌కి లేదు.

✧ చేతనత్వం మాత్రం ఇవాల్వ్ అవుతుంది.

❋ హైడ్రోజన్ ఆటమ్ అనేటటువంటి లీస్ట్ చేతనత్వం నుంచి ప్రస్తుతము సోలార్ సిస్టమ్ అనేటటువంటి విశాలమైనటువంటి చేతనత్వం వైపుకు ద సేమ్ లైఫ్ ప్రయాణం చేస్తుంది.

సేమ్ లైఫ్ ఎలాగ చేతనత్వం వైపు ప్రయాణం చేస్తుంది అనే కన్‌ఫ్యూజన్‌కి ఒక చిన్న ఉదాహరణ ఏమిటీ అంటే,

ప్రస్తుతం మనం ఉన్నాం. ఐదు ఏళ్ళ వయస్సులో ఏలా ఉన్నామో, పదోక్లాసు చదువుతున్నప్పుడు ఎలా ఉన్నామో, బాల్డ్ హెడ్ రాకముందు ఎలా ఉన్నామో, బాల్డ్ హెడ్ వచ్చాక ఎలావున్నామో, ముసలాళ్ళం అయ్యాక ఎలావున్నామో, ద లైఫ్ ఈజ్ ద సేమ్. కాన్స్యస్‌నెస్ ఈజ్ నాట్ సేమ్.

తేడా అర్థమైందా? లైఫ్ చేంజ్ కాదు. మేటర్ చేన్జ్ కాదు. చేంజ్ అయ్యేది ఏమిటి?

కాన్స్యస్‌నెస్.

❋ ఆ కాన్స్యస్‌నెస్ టెక్నాలజీ మన ఫీల్డ్ ఆఫ్ రీసెర్చ్, స్టడీ.

✧ కాన్స్యస్‌నెస్ ధర్మం కాదు.
కాన్స్యస్‌నెస్ ఈజ్ ఫిలాసఫీ.



**ఎంచేత?**

లైఫ్ అదే అయినా ఐదేళ్ళ కుర్రవాడి యొక్క దృష్టి, ఏభై ఏళ్ళ మనిషి యొక్క దృష్టి వేరు వేరుగా ఉంటుంది. దర్శనం అంటాం దాన్ని, ఫిలాసఫీ అంటాం దాన్ని.

క్లియర్‌గా ఉందా?
విజ్ఞానం అంటే ఏమిటో అర్థమైందా?

విజ్ఞానం అంటే 5 ఇంద్రియాలతో వచ్చేటటువంటి జ్ఞానము, అది మళ్ళా సేమ్‌గానే ఉంటుంది. ఎరుపురంగు, అంటే కళ్ళు కరెక్ట్‌గా పనిచేస్తూవుంటే. వాడికి ఏ కేటరాక్ట్ వచ్చిందనుకోండి, మళ్ళా అది వేరే విషయం.

కాని 5 ఇంద్రియాలు కరెక్ట్‌గా ఉంటే, అందరికీ ఒకేలాగ కనిపిస్తాయి, ఒకేలాగ అనుభూతి చెందుతాడు, దాన్ని ఒకేలాగ పట్టుకుంటాడు. అది సైన్స్.

ఫిలాసఫీ మారిపోతుంది. నాస్తికుడు ఒకలాగ దర్శిస్తాడు. ఆస్తికుడు ఇంకొకలాగ దర్శిస్తాడు. ఇంకా మాట్లాడితే ప్రతీ పదార్థమూ రకరకాల చేతనత్వాలతో దర్శింపబడుతుంది అని చెప్తారు. బల్లి ప్రపంచాన్ని ఒకలాగ దర్శిస్తుంది.

వివేకానంద అయితే చాలా పెద్ద మాట వాడేస్తాడు. ఇఫ్ బఫెలోస్ కెన్ థింక్ ఆఫ్ ఏ గాడ్, దైర్ గాడ్ విల్ బీ ఏ వెరీ బిగ్ బఫెలో అన్నాడు.

గేదెలే కనక దేవుడు గురించి ఆలోచించగలిగితే వాటి దేవుడు ఎలా ఉంటాడు? ఒక పెద్ద బఫెలో. మనుషులు దేవుడు గురించి ఆలోచిస్తే, ఓ పెద్ద మనిషి.

గేదె యొక్క దేవుడు ఎంతో, మన దేవుడూ అంతే, ఇది దర్శనం. కాని చాలా తెలివితేటలు ఉన్నాయనుకుంటాం మనం.

స్పిరిట్యువలిజమ్‌లో చాలా క్లియర్‌గా ఉండాలి. అందుకే సత్యాన్నాస్తి పరోధర్మః ట్రూత్, యూ హేవ్ టూ అనలైజ్. అందుకే గురువుగారు దాన్ని "ప్రఖరప్రజ్ఞ" అన్నారు.

మనల్ని మనం కంప్లీట్‌గా డిసెక్ట్ చేసి పెట్టుకోవాలి. బయటి వాళ్ళని కాదు. మనకేదో అర్థమైపోయింది అని బయటవాళ్ళని తిట్టకండి. మనకి అర్థమయితే, మనం దాన్ని ఆచరించగలిగితే చాలు.

❋ దర్శనం అంటే అర్థమయింది కదా,
దర్శనం మారుతూవుంటుంది.
దాన్ని ఇవల్యూషన్ అంటాం.

చిన్న కుర్రవాడి దర్శనం వేరు,
పెద్దవాళ్ళ దర్శనం వేరు,
ఋషి యొక్క దర్శనం వేరు.

ఐదు దీక్షలూ తీసుకొని, ప్లానెటరీ ఎగ్జిస్టెన్స్ దాటిపోయి, సోలార్ సిస్టమ్ వైపు వెళ్ళినటువంటి వాడి దర్శనం వేరు.

మరి ధర్మం! వాటీజ్ రెలిజియన్?

*రెలిజియన్‌కి ఏం కండిషను చెప్తున్నాడు,*

మూడు కండిషన్స్ ఉండాలి.

✧ అది శాశ్వతమైనది అయివుండాలి. ఇట్ షుడ్ బీ ఎటర్నల్.

-- సనాతనమైనది అయివుండాలి. ఇట్ షుడ్ బీ ఏన్సియంట్.

-- కాని ప్రతీ రోజు క్రొత్తగా ఉండాలి. నిత్యనూతనం.

ఇవి టెస్టింగ్ ప్రిన్స్‌పుల్స్. ఇవి ఎక్కడ పట్టుకుంటారో అది ధర్మం. సనాతమైనది, యుగయుగాలుగా వస్తోంది అంటే కుదరదు. అది ఏన్సియంట్ అంతే. ఎటర్నల్! మళ్ళా మార్పు రాకూడదు. అప్పుడు చెప్పిందే ఇప్పుడూ చెప్పాలి.

దానికి వాళ్ళు కొన్ని ఎగ్జాంపుల్స్ ఇస్తారు.

సూర్యోదయము!

ఎప్పుడ్నుంచి వస్తోంది? సనాతన కాలం నుంచి! ఎటర్నల్, అంటే ఫ్యూచర్‌లో కూడా వస్తుంది!! ప్రతీ రోజు వస్తుంది!!!

ఇంత వరకు నాకు తెలిసి బోర్ అనే వాడు ఎవడూ ప్రతీరోజు అదే సూర్యుడ్ని చూడాలా అని మాత్రం ఇంతవరకూ ఎవడూ అనలేదు. మరి ఆ బోర్డమ్ కూడా రేపు భవిష్యత్తులో వస్తుందేమో నేను చెప్పలేను. వస్తే రావచ్చు. కాని ప్రస్తుతానికి ఇంకా సూర్యుడ్ని చూసి, "అబ్బా! మళ్ళా వీడు వచ్చేశాడా?" అని ఇంకా ఆ స్థితికి రాలేదు మనం. ఇది ఒక ఎగ్జాంపుల్.

అంచేత సూర్యోదయము ఈజ్ ఏ రెలిజియస్ ఏక్ట్. అది అర్థం చేసుకోండి. అందుకని సూర్యోపాసన ధార్మికకృత్యము అయినది. అర్థమవుతోందా? ఎంచేత?

మూడు కండిషన్స్ ఉన్నాయక్కడ. ఎటర్నల్ అంటే కంటిన్యూ అవుతూవుంటుంది. ఏన్సియంట్ అంటే ఎప్పట్నుంచో ఉంది. ప్రతిరోజు జరుగుతూవుంటుంది. ఇవాళ సూర్యోదయం అయిపోయింది కనక, రేపు సూర్యోదయం అవదు అనేం లేదు.

అంచేత ఏ రెలిజియస్ ఏక్ట్, ఒక ధార్మిక కృత్యము మీరు ఇలా చేయాలి.

✧ అంచేత ఇవాళ సంధ్యావందనం చేసి రేపు సంధ్యావందనం చేయకపోతే అది ధార్మిక కృత్యము కాదు.

-- ఇవాళ జపం చేసి, రేపు జపం చేయకపోతే అది ధార్మిక కృత్యం కాదు.

*ధార్మిక కృత్యం అంటే ఎంతలాగ ఉండాలి?*

కంటిన్యూటి ఉండాలి.
ప్రతీరోజు ఉండాలి.
మీకు బోర్ కొట్టకూడదు.

బోర్ కొట్టింది అనుకోండి, "అబ్బా! విసుగేస్తోంది మాస్టారు!" ఇట్స్ ఓకె. కాని అది ధార్మిక కృత్యం మాత్రం కాదు.



ఈ డెఫినిషన్ ప్రకారం ఈటింగ్, భోజనం చేయటం ఒక ధార్మిక కృత్యం.

*ఎంచేత?*

సనాతనంగా, ఎటర్నల్‌గా, నిత్యనూతనంగా అదే తింటూవుంటాం మనం.

మా ఇంటికి కొంతమంది గెస్ట్‌లు వచ్చారు. వాళ్ళ అమ్మాయి కూడా వచ్చింది. సరే మధ్యాహ్నం భోంచేశాం. చేశాక "ఇంక రాత్రి భోంచేయను" అంది. ఎందుకు? "బాగా కడుపు నిండిపోయింది, ఇంక రాత్రి తిననబ్బా!" అంది.

ఒక నాలుగు గంటలయింది. .......

ధార్మిక కృత్యము!

❋ అంచేత భోజనము చేయుట అనేది ఒక ధార్మికకృత్యముగా మీరు గుర్తించగలగాలి. రెలిజియన్ అంటే ఏమిటో మనుష్యులకి అర్థమవటంలేదు.

సంస్కృతభాషలో మంత్రాలు చదవటం రెలిజియన్ కాదు.

*ఎంచేత?*

సంస్కృత భాష సనాతనమైనది కావచ్చుకాని, ఇప్పుడు ఎవడికి వచ్చు? ఎవడికీ రాదుగా! ఎంచేత? ఎటర్నల్ కాదు.

అర్థమవుతోందా? అంచేత ముందు మీరు అసలు రెలిజియన్ అంటే ఏమిటో అర్థం చేసుకోండి.

అంచేత రెలిజియన్‌లో కచ్చితంగా ఒక పాయింట్ మనకి వర్తిస్తుంది.

*అది ఏమిటి అంటే,*

❋ ఒక సైక్లిక్ ప్రోసెస్.
చక్రము

భగవంతుడి యొక్క మూర్తుల్ని మనం మన రూపంలో పెట్టుకున్నా, గేదె రూపంలో పెట్టుకున్నా. గాడిదరూపంలో పెట్టుకున్నా, ఏ రూపంలో మీరు పెట్టుకున్నా చక్రం ఉంటుంది. ద సైకిల్ విల్ బీ దేర్.

*ఎంచేత?*

చక్రీయగమనము అనేది శాశ్వతము, సనాతనము, నిత్యనూతనము.

ॐ అంచేత ఆర్డర్డ్ లైఫ్, డిసిప్లిన్డ్ లైఫ్, 365 రోజులు ఒకేలాగ చేయటం ముందు నేర్చుకోవాలి.

-- అప్పుడు యూ ఆర్ ఏ రెలిజియస్ మేన్, వెదర్ ఫ్యూపుల్ థింక్ యూ ఆర్ రెలిజియస్ ఆర్ నాట్.

❋ ఇలా జీవించేవాడికి ఆటోమాటిక్‌గా సుఖము, శాంతి వస్తోంది.

ఆర్డర్డ్, రెగ్యులర్‌తో పాటు రిథమిక్.

*రిథమ్ అంటే,*

ఎండాకాలంలో శీతాకాలంలాంటి రిథమ్ కుదరదు. శీతాకాలంలో మధ్యాహ్నం రోజూ నేను ఎండలో కూర్చుంటాను అన్నాడ

నుకోండి వాడు, ఇట్స్ ఓకె. అదే ఎండా కాలంలో వాడు కూర్చున్నాడు అనుకోండి! రిథమ్. మళ్ళా రిథమ్ మారాలి.

***రిథమ్ అంటే ఏమిటి?***

పల్సేషన్స్.

- ❋ ఈ పల్సేషన్స్‌ని కంట్రోల్ చేసేటటువంటి దాన్ని స్పిరిట్యువల్ యాంగిల్స్‌లో <u>శంఖము</u> అంటాం. ద పల్సేషన్స్.

ఎందుకు దాన్ని శంఖము అంటాము అన్నది తరవాత ఆలోచిద్దాం మనం.

- ❋ అంచేత చక్రము ఒకటి, శంఖము ఒకటి, హేవ్ బికమ్ ఏ యూనివర్సల్ రెలిజియస్ సింబల్స్.

అంచేత చక్రము, శంఖము వేంకటేశ్వరస్వామిదే కాదది. దటీజ్ ఏ యూనివర్సల్ సింబల్, సంకేతం.

***దేనికి సంకేతం అవి?***

రిథమ్ అండ్ రెగ్యులారిటి,
రిథమ్ అండ్ పంక్చువాలిటీ.

చెప్పింది అర్థమవుతోందా? రెలిజియన్‌కి కావలసిన లక్షణాలు చెప్తున్నాను.

- ❋ రెలిజియన్‌కి ఈ రెండు లక్షణాలు ఉంటాయి. ఒకటి చక్రీయగమనము, ఏ సైక్లిక్ ప్రొసెస్. ఇంకొకటి, రిథమ్, ఒక పాటర్న్ ఉంటుంది.

ఇవి రెండూ కాకుండా, రెలిజియన్‌కి ఇంకొక రెండు లక్షణాలు ఉండాలి.

- ❋ ఫండమెంటల్‌గా రెలిజియస్ యాక్ట్‌కి ఒక లక్షణం ఉంటుంది,
- -- దటీజ్ గోయింగ్ టువర్డ్స్ లైట్. వెలుతురు వైపు సహజంగానే వెళ్ళుట.
- -- ఇక్కడ వెలుతురు, ఇల్యూమినేషన్ అంటే, జ్ఞానము.

మిగతా జంతువులన్నీ కూడా ఈ రిథమ్ అండ్ సైక్లిక్ ప్రొసెస్ సహజంగానే ఫాలో అవుతాయి. కాని వాటికి జ్ఞానము లేదు, నేచురల్‌గా ఫాలో అవుతాయి.

- ❋ ఈ జ్ఞానము ఈజ్ సింబలైజ్‌డ్ బై లోటస్, పద్మము.

***పద్మములో ఉన్నటువంటి గొప్పదనం ఏమిటి?***

సూర్యుడు ఉంటేనే అది వికసిస్తుంది. సూర్యుడు లేకపోతే అది వికసించదు.

***అక్కడ సూర్యుడు దేనికి ప్రతీక?***

జ్ఞానానికి ప్రతీక.
ఇల్యూమినేషన్‌కి ప్రతీక.

- ❋ ఇంకా కరెక్ట్‌గా మాట్లాడాలి అంటే జ్ఞానము కూడా కాదు, "<u>రెవిలేషన్</u>".

***ఎంచేతంటే,***

జ్ఞానము అంటే మళ్ళా మనం పంచేంద్రియాల్లోకి పడిపోతాం. ఇట్ రివీల్స్.



రెవిలేషన్ తక్షణం జరిగిపోతుంది.

వెలుతురు వస్తే అన్నీ ఒకేసారి కనిపిస్తాయి. ఆల్ ఆర్ రివీల్డ్ ఎట్ వన్స్.

నీ దృష్టి ఎటు వైపు ఉంటుందో, అది ఎక్కువ కనిపించొచ్చు. దాని వైపు నీ దృష్టి వుంటే మిగతావి నువ్వు పట్టించుకోవు. అప్పుడు దాన్ని దర్శనం అంటాం. <u>అంతా ఒకేసారి తెలిస్తే రెవిలేషన్ అంటాం.</u>

***అంచేత పద్మము దేనికి సంకేతము?***

సంపూర్ణ జ్ఞానానికి సంకేతము.

రెవిలేషన్‌కి తెలుగు మాట ఏమిటో మరి? రివీల్స్ అంటే? పైన కప్పు ఉంది, లోపల ఇరవై, ముప్పై వస్తువులున్నాయి. కప్పు తీసేశాం మనం. ఇరవై, ముప్పై వస్తువులు మీకు ఒకేసారి కనిపిస్తాయి. దానికి వాళ్ళు సర్వజ్ఞత్వం అని పేరు పెట్టారు. ఎవ్విరిథింగ్ ఈజ్ నోన్ అని. ఏ ఒక్కటి తెలుస్తే అన్నీ తెలుస్తాయో అనేటటువంటి పరిస్థితి దేనివల్ల వస్తుందో దాన్నే రెవిలేషన్ అంటాం.

అంచేత పద్మము అనేది ఒక రెలిజియస్ సింబల్. ఒక ధార్మికమైన సంకేతం.

- ❋ ఇంకొకటుంది, గద. ద పవర్, శక్తి టూ స్మాష్ ఎనీథింగ్.

దేన్నయినా కూడా నాశనము చేయగలిగేటటువంటి శక్తి దేనికి ఉంది?

కాలానికి ఉంది.

అంతేగా! ఇంక కాలం ముందు కృష్ణుడూ లేడు, రాముడూ లేడు, రావణాసురుడూ లేడు, ఇటు బ్రహ్మ లేడు. ఎవడూ లేడు. వాళ్ళ టైమ్ పీరియడ్స్ చాలా పెద్దవి కావచ్చు, అది వేరే విషయం.

అంచేత కాలము ఏం చేయగలదు?

కాలోఽస్మి లోకక్షయకృత్ప్రవృద్ధో
లోకాన్ సమాహర్తుమిహ ప్రవృత్తః
ఋతేఽపి త్వాం న భవిష్యన్తి సర్వే
యేఽవస్థితాః ప్రత్యనీకేషు యోధాః
(భ.గీ. 11-32)

నేను లోకసంహారకుడనై విజృంభించిన కాలుడను అయివున్నాను. ప్రాణులను సంహరించు నిమిత్త మీ ప్రపంచమున ప్రవర్తించుచున్నాను. ప్రతిపక్ష సైన్యములందుగల వీరులు నీవు లేకపోయినను (యుద్ధము చేయకున్నను) జీవించియుండరు (మృతినొందక తప్పరు).

నేను ఎందుకొచ్చానో చాలా స్పష్టంగా పాపం చెప్తాడు. కృష్ణుడు అంటే ఎందుకో అందరికీ మోజు. చాలా భయంకరమైన వ్యక్తి అతను. ఎంచేత? చాలా స్పష్టంగా చెప్పాడు, ఓపెన్‌గా డిక్లేర్ చేశాడు.

కాలోఽస్మి లోకక్షయకృత్ప్రవృద్ధో

లోకము అంటే నీ కంటికి ఏది కనిపిస్తోందో అది. దాన్ని నాశనం చేయటానికే వచ్చాను నాయనా అన్నాడు. రా రా రా అని పిలుస్తాం. బీ కేర్‌ఫుల్ ఎబౌట్ దట్ ఫెలో.

లోకాన్ సమాహర్తుమిహ ప్రవృత్తః

ఈ మహాభారత యుద్ధంలో నేను యుద్ధం చేయను, కూర్చుంటానన్నాడు. కాని ఎందుకు వచ్చాట్ట, లోకాన్ సమాహర్తు స్మాష్ చేసి పారేయటానికి వచ్చానన్నాడు.

✧ గద. టైమ్.

❋ చక్రము, శంఖము, పద్మము, గద - రెలిజియన్‌కి ఇవి నాలుగు పిల్లర్స్.

శ్రీ అంచేత ధార్మికమైనటువంటి యాక్ట్, ధార్మికమైనటువంటి జీవితం, ధర్మాన్ని మనం అర్థం చేసుకోవటానికి ప్రయత్నం చేస్తున్నాము అంటే ఈ నాలుగు లక్షణాలు మినిమమ్ ఉండాలి.

అందుకని మన వాళ్ళు సింబల్స్ పెట్టారు. సింబల్స్ వల్ల లాభం ఏమిటంటే గందరగోళం ఉండదు. మీరు అలా దాన్ని చెప్పుకుంటూ పోవచ్చు.

① చక్రము, సైక్లిక్ ప్రోసెస్.

② శంఖము, పల్సేషన్.

③ పద్మము, రెవిలేషన్.

④ నీకు ఏది రివీల్ అయినా అది ఎప్పుడో అప్పుడు గ్యారంటీగా పోతుంది అనే జ్ఞానం.

అంతేగా, అది ఏదయినా పోతుంది. ఎంత గొప్పదయినా పోతుంది.

అంచేత ఈ బేక్‌గ్రౌండ్ మీరు చాలా క్లియర్‌గా ఉంచుకోండి.

ఈ బేక్‌గ్రౌండ్‌లో ఈ నాలుగింటిని చూడగలిగేది ఒకటి ఉన్నది. అంచేతే కదా దీన్ని డిస్కస్ చేయగలుగుతున్నాం మనం.

❋ ఆ చేతనత్వాన్ని, ఆ ఎవేర్‌నెస్‌ని స్టడీ చేసి, ఆ అవేర్‌నెస్‌లో ఉండిపోవటమే, అంతకంటే నువ్వు చేసేదేమీ లేదు.

-- మీరు సాధనలు చేసేదేం కాదిది.

-- యూ ఆర్ ఆల్‌రెడీ దట్.
అయం ఆత్మా బ్రహ్మ.

-- దిస్ సౌల్, ఫలానా పేరుతో ఉన్నటువంటి ఇది ఇటీజ్ ఆల్‌రెడీ దట్. అది మీరు మెడిటేషన్‌లో ప్రాక్టీస్ చేయాలి.

అందుకని మెడిటేషన్ ఎగ్గొట్టి మిగతా పనులన్నీ చేస్తాము అని ఇక్కడకొస్తే యు ఆర్ మిస్సింగ్ ద బస్.

శ్రీ మెడిటేషన్ వదలబాకండి. అది కీ.

-- కాని తరవాత తరవాత తరవాత మెడిటేషన్ కూడా వదిలేయాల్సి వస్తుంది.

"అయితే ఇప్పుడెందుకు మెడిటేషన్ చేయటం" అన్నారనుకోండి, మీ ఇష్టం!

**ఇప్పుడు ఇది ఎందుకు చెప్తాను అంటే,**

'అ'కారము జాగ్రదావస్థ. ఎనీ థింగ్ వుచ్ యు సీ, రీడ్, రైట్, అండర్‌స్టాండ్ అంతా కూడా ఆ చేతనత్వము యొక్క 1/4.



మిగతా మూడు పార్ట్‌లు త్రిపాద స్యామృతం దివి. అంతరిక్షంలో అమృతత్వ స్థితిలో, మరణము లేని స్థితిలో ఉన్నాయి.

ఈ జాగ్రదావస్థలో మెలకువగా ఉన్న నీకు ఎన్ని భాషలు వచ్చు?

నాకు కనీసం తెలుగు కూడా పూర్తిగా రాదు. ఎంచేతంటే, పోతన పద్యాలు అవీ చదివితే ఓహోహో అనుకోవటమే తప్ప ఏమీ అర్థంకాదు. ఇంగ్లీషువాడికి తెలుగు ఎంత అర్థం అవుతుందో, బ్రౌన్ దొరకే ఇంకా ఎక్కువ అర్థమవుతుందేమో!

జాగ్రదావస్థలోనే మనకున్నటువంటి నాలెడ్జ్ ఎంతో ముందు తెలుసుకోండి.

❋ ఈ నాలెడ్జ్‌తో రెలిజియన్ గురించి డిస్కస్ చేసి మనకి అర్థమయిపోయింది అనుకునే భ్రమ కనుక నేను కలగజేసివుంటే అది ఎంత పరమ మూర్ఖమైన భ్రమో అర్థం చేసుకోండి.

యతోవాచో నివర్తంతి అప్రాప్య మనసాసః

❋ వాక్కులు, మనస్సు దాన్ని అర్థము చేసుకొనలేక ఎక్కడ నుంచి వెనక్కి తిరిగి వచ్చేస్తాయో దాని తరవాత అసలు స్టార్టవుతుంది.

మరి దేనితో నువ్వు ఎక్స్‌ప్లయిన్ చేయటానికి ట్రై చేస్తున్నావు?

హౌ కెన్ దిస్ బీ రెలిజియస్?

అంతా వచ్చేసింది అంటారు.

అర్థం చేసుకోవటానికి ప్రయత్నం చేయండి, అది వేరే విషయం. టూ స్టార్ట్ విత్, ఏదో సమ్ పాయింట్ కావాలి కదా!

ఈ జాగ్రదావస్థ కంటే నెక్స్ట్ స్టేట్ ఒకటుంది. స్వప్నావస్థ.

❋ స్వప్నావస్థ నుంచి అంతర్గత యాత్ర స్టార్టవుతుంది.

జాగ్రదావస్థలో ఇది బహిః ప్రజ్ఞ, నేను ఆ మాండూక్యోపనిషత్‌లో వ్రాసిన వర్డ్ చెప్తున్నాను. ఇప్పుడు నేను మాండూక్యోనిషత్తే ఎక్స్‌ప్లయిన్ చేస్తున్నాను.

అంచేత ఈ అకారము - జాగ్రదావస్థని మనం సైన్స్ అనుకోవచ్చు.

***ఎంచేత?***

జాగ్రదావస్థలో మీకు ఏది వచ్చినా 5 ఇంద్రియాల ద్వారానే వస్తుంది. 5 ఇంద్రియాలకి అతీతమైనటువంటి దాన్ని మీరు జాగ్రదావస్థలో పొందరు.

❋ మెడిటేషన్ చేస్తున్నపుడు నేచురల్‌గా అది జాగ్రదావస్థ కాదు.

-- అది తురీయావస్థ వైపు వెళుతుంది, అది తరవాత ఆలోచిద్దాం మనం.

***కాని సైన్స్ అంటే ఇప్పుడు అర్థమయింది కదా,***

జాగ్రదావస్థ.

ఈ జాగ్రదావస్థని మాండూక్యోపనిషత్‌లో బహిః ప్రజ్ఞః సప్తాంగ ఏకోనవింశతి ముఖః అని చెప్తాడు. దానికి ఒక పేరు పెట్టాడు, వైశ్వానరః

ఎందుకు ఆ పేరు పెట్టాడో తరవాత ఆలోచిద్దాం మనం. ఇది మిమ్మల్ని అసలు దర్శనం వైపే తీసుకెళ్ళదు. లీవ్ ఎలోన్ ఫిలాసఫీ అండ్ రెలిజియన్.

రెండవస్థితి ఉందే స్వప్నస్థితి, డ్రీమ్ కాన్స్యస్‌నెస్, లేకపోతే స్వప్న - దర్శనము. స్వప్నాలను మనం దర్శిస్తాం.

ఈ స్వప్నదర్శనం ఎప్పుడైతే స్టార్ట యిందో నీ అంతర్‌యాత్ర స్టార్టయింది. నీ డ్రీమ్స్‌లోకి నువ్వు ఎవడ్నీ తీసుకెళ్ళలేవు. నీ డ్రీమ్ నీ డ్రీమే, వాడి డ్రీమ్ వాడి డ్రీమే. ఎవడి డ్రీము వాడిది. ఋషి దానికి తైజసుడు అని పేరు పెట్టాడు.

కాని అక్కడ కూడా బాహ్యజగత్తులో, జాగ్రదావస్థలో మీరు ఏమి ఏమి చూస్తారో, ఏమి ఏమి అనుభూతులు చెందుతారో, అన్ని అనుభూతులు మీకు అక్కడ ఉంటాయి. అంచేత అక్కడ కూడా సప్తాంగ ఏకోనవింశతి ముఖః అన్నాడు.

❀ కాని బహిర్ ప్రజ్ఞ కాదది. అంతః ప్రజ్ఞ. ఇన్నర్ కాన్స్యస్‌నెస్.

-- ఈ ఇన్నర్ కాన్స్యస్‌నెస్ దర్శనం.

దర్శనం ఉందే, స్వాప్నికస్థితి ఉందే, అక్కడ ఏం ఉండదు. నీ ఊహలు అవంతా.

దానికి చాలా చాలా ఉదాహరణలు కొన్ని ఫేమస్ ఉదాహరణలు ఉన్నాయి, ఆ ఉదాహరణలు మీరు అలవాటు చేసుకోండి. ఆ ఉదాహరణల్లో చాలా చాలా ఇన్నర్ మీనింగ్స్ ఉన్నాయి, అది తరవాత చూద్దాం.

ఒకటేమిటి అంటే, సర్ప రజ్జు భ్రాంతి. భ్రాంతి అంటే ఇల్యూజన్. త్రాడుని చూసి నువ్వు పాము అనుకున్నావు.

బాహ్యజగత్తులో కూడా నువ్వు అదే చేస్తున్నావు. త్రాడుని చూసి పాము అనుకున్నంత వరకు నువ్వు భయపడుతూనే ఉంటావుగా! వణికిపోతూనే ఉంటావుగా!

ఎవడో ఒకడు ధైర్యం చేసి ఆ త్రాడుని తీసుకొచ్చి నీ మీద పడేస్తాడు అనుకో అప్పుడు భయపడతావా? ఎందుకు భయపడవు? దర్శనం అయింది కనక.

❀ కాని దర్శనం కానంత వరకు భయం పోదది. ఎన్ని కబుర్లు చెప్పినా భయం పోదు.

ఇది నీ యొక్క దృష్టి ఇది. తాడుని పాముగా చూశావు, భయపడ్డావు. తాడుని తాడుగా చూశావు, భయం పోయింది.

❀ కాని తాడుని తాడుగా చూసినా, తాడుని పాముగా చూసినా అది నీ దర్శనమే.



-- ఫిలాసఫీ అది, అంతః ప్రజ్ఞః

-- బయటి వాడు ఎవడూ నీకు అది ఇవ్వ లేడు. యూ హేవ్ టూ రియలైజ్ యువర్‌సెల్ఫ్.

ఇదంతా కాకుండా ఇంకొక స్టేట్ ఆఫ్ కాన్స్యస్‌నెస్ ఉంది, న కంచన స్వప్నం పశ్యతి అక్కడ స్వప్నమూ ఉండదు, ఏమీ చూడడు.

*మరేం ఉంది అక్కడ?*

ప్రజ్ఞాన ఘన, ఓన్లీ అవేర్‌నెస్.

కాని ఆ అవేర్‌నెస్‌లో కేవలము ఆనందం మాత్రమే ఉంది.

కోట్లు కోట్లు సంపాదిస్తాడు, కాని నువ్వు నిద్రపోవటానికి వీల్లేదని వాడికొక కండిషన్ పెట్టామనుకోండి. ఇప్పుడు మనం తలూపేస్తాం, "పోనీలెండి మాస్టారు, నేను నిద్రపోను, నాకు కోట్లు కావాలి" అని. కాని వచ్చాక అర్థమవుతుంది, ఏమవుతుందో.

ఆ కోట్లు, కోట్లు వాడు ఇచ్చేస్తాడు. దేనికి? నిద్రపోవటానికి.

"ఆ మాత్రం దానికి ఈ సాధనలు అవంతా ఎందుకు మాస్టారు! మమ్మల్ని నిద్ర పోనివ్వండి!"

ఇట్స్ ఓకె, దజంట్ మేటర్.

అంచేత ఈ ఆనందమయ, ప్రజ్ఞాన ఘన, అద్వైత దాన్ని ఏమన్నాడు అక్కడ? శివం శాంతం అద్వైతం చతుర్థం.

స్వస్తి.



# చతుర్భుజ ధ్యాన విధానము

2003 సెప్టెంబరు 9, 10 తేదీలలో ఎర్రబాలెంలో ఇచ్చిన ఉపన్యాసాలు నుండి

ఈరోజు ఒక విశేషమైన ధ్యానవిధానాన్ని మనం నేర్చుకుందాం. విష్ణుమూర్తి లేక శ్రీకృష్ణుడు యొక్క చతుర్భుజ స్వరూపానికి సంబంధించిన ధ్యానం ఇది.

✣ ఈ ధ్యానాన్ని మీరు చేస్తూవుంటే ఆ జగద్గురువు ఇంక మీ ప్రక్కన ఉన్నట్లే.

✧ విష్ణుమూర్తికి ఉన్నట్లే మనకు కూడా పైకి రెండు చేతులు, క్రిందకి రెండు చేతులు ఉన్నాయి అనుకొని ఈ ధ్యానం చేయాలి.

ఆ నాలుగు చేతులలో నాలుగు ఆయుధాలను మనం పట్టుకుంటున్నాం.

**క్రిందన ఉన్న చేతులలో**

ఎడమ చేతిలో "పద్మము",
కుడి చేతిలో "గద" ఉండాలి.

**పైన ఉన్న చేతులలో,**

ఎడమ చేతిలో “శంఖము",
కుడి చేతిలో “చక్రము" ఉండాలి.

వెంకటేశ్వరస్వామి యొక్క మొత్తము మ్యాజిక్ అంతా ఈ శంఖము, చక్రములోనే ఉన్నాయి. ఇంట్లో మనం ఆయనకి దణ్ణం పెట్టుకుంటాంకానీ, ఈ రెండింటిని చూడం.

✣ చూడకపోయినా ఆ ఆయుధాల వల్ల మీకు రక్షణ వస్తుంది. అదే మీరే ఆ ఆయుధాలను పట్టుకుంటే ఇంకా ఎంత రక్షణ వస్తుందో ఊహించండి.

ॐ సాధారణమైన ధ్యానం కాదిది.

-- కానీ ఎంత అద్భుతమైన సాధన అయినా రోజూ చేసుకుంటూ ఉంటేనే ఫలితం వస్తుంది.

ఎంత గొప్ప ఫిజియోథెరపిస్ట్ చెప్పినా, ఎంత గొప్ప వ్యాయామం టెక్నిక్ అయినా రోజూ చేసుకోకపోతే ఫలితం ఉండదు. అలాగే ఈ ధ్యానం కూడా.

✧ అంచేత ఈ ధ్యాన విధానాన్ని మీకు వీలున్న టైమ్‌లో ప్రతి రోజు 20 నిమిషాలు దాటకుండా చేసుకోండి.

-- చెప్పిన నియమాన్ని తు.చ. తప్పకుండా పాటించండి.

ఎట్టి పరిస్థితులలోనూ
20 నిమిషాలు దాటకూడదు.

**ఎందుకంటే,**

చాలా చాలా అద్భుతమైన శక్తిధారలు ఈ సంస్థ వైపు ప్రసరింపబడుతున్నాయి.



ॐ ఈ సంస్థకి కావాలనే నేను ఇంకా పేరు పెట్టలేదు.

మనమందరం కలిసి ప్రయత్నం చేస్తే రెండు, మూడు సంవత్సరాలలో ఇలాంటి దీక్షా సమావేశాలకి స్థలం సరిపోనటువంటి పరిస్థితి గ్యారెంటీగా వస్తుంది.

ఆ పరిస్థితి వచ్చినప్పుడు వీటన్నిటిని ఒక క్రమపద్ధతిలో పెట్టుకుందాం. అంత వరకు నేను చెప్పిన నియమాలను ఎలా చెప్పానో అలాగే చేసుకోండి.

ॐ మీరు కూడా మిగతా వాళ్ళకి అలాగే చెప్పండి తప్ప, అందులో సర్దుబాట్లు చేయకండి.

ఈ ధ్యానాన్ని మీరు రోజూ చేసుకోవాలి.

✧ రోజులో మీకు వీలయినన్ని సార్లు చేసుకోవచ్చు.

-- ఎప్పుడు కూర్చున్నా మాగ్జిమమ్ 20 నిమిషాలు. మినిమమ్ 2 నిమిషాలు అయినా పరవాలేదు.

✣ మీకు మానసికంగా బాధగా ఉన్నప్పుడు కళ్ళు మూసుకుని

క్రింద చేతులలో పద్మం, గద ఉన్నట్లుగా, పై చేతులలో శంఖం, చక్రం ఉన్నట్లుగా భావిస్తూ కూర్చోండి.

-- దానితో మీరు ఆ రక్షణలోకి వచ్చేస్తారు.

విష్ణువు ఎవరిని రక్షించినా ఆ ఆయుధాలతోనే కదా రక్షిస్తాడు. అంచేత అవే ఆయుధాలు మీ దగ్గర ఉంటే ఇంక తిరుగేముంది?

✣ అంచేత కళ్ళు మూసుకుని మనస్సులో ఈ నాలుగు ఆయుధాలను మీ చేతులలో పెట్టుకోండి.

-- చాలా రిలాక్స్‌డ్‌గా చేసుకోండి.

-- సీరియస్ మూడ్‌లో ఉండకండి,

కొంచెం చిరునవ్వుతో ఉండి చేసుకోండి.

అంచేత ఈ రోజు నుంచి మీరు కూడా శంఖ, చక్ర, పద్మ, గదాధారులే. మిమ్మల్ని మీరు ఆ రూపంలో ఉన్నట్టుగా ఊహించుకుని కూర్చోండి.

ఇది ఎంత అద్భుతమైన తపశ్చర్య అవుతుందో మీకు తరవాత చెప్తాను. మీరు ఎంత బాగా ఊహించుకుంటే, అంత బాగా ఆ విషయం మీకు అర్థమవుతుంది.

కలకత్తాలో ఒక సైన్స్ లెక్చరర్ పరిచయం అయ్యాడు. ఆయనతో మాట్లాడుతూ ఈ ధ్యానం గురించి చెప్పాను. “ఊహించుకుంటేనే వచ్చేస్తుందా?” అన్నాడు.

“నువ్వు ఏ లెక్చరర్‌వి?” అన్నాను.

“కెమిస్ట్రీ లెక్చరర్‌ని” అన్నాడాయన.

“ప్రాక్టికల్స్‌కి ముందు నువ్వు థియరీ చెప్తావా?”

"చెప్పకపోతే ఎలా? థియరీ చెప్ప కుండా ప్రాక్టికల్స్ ఎలా చేయిస్తాను అను కుంటున్నావు?"

"ప్రాక్టికల్స్ ఎలా చెప్పేవాడివి?"

"ఏముంది, ముందు క్లాసులో బోర్డు మీద టెస్ట్ ట్యూబ్‌లు అవీ బొమ్మలు వేసి వాటిని పట్టకారతో ఎలా పట్టుకోవాలో బొమ్మగా వేసి చూపించి వివరించే వాడిని. తరవాత ప్రాక్టికల్స్‌కి వెళ్ళినప్పుడు ఇలా చేయాలి అని చెప్పేవాడిని" అన్నాడు.

"మరి నేను చెప్పింది కూడా అదే కదయ్యా! కళ్ళు మూసుకుని పద్మం, శంఖం, చక్రం, గద ఊహించుకోమన్నాను. నువ్వు కూడా అదే కదా చెప్తున్నావు!"

✣ అంచేత విద్య ఎప్పుడు నేర్చుకున్నా ముందు ఊహలే. మీరు అది అర్థం చేసుకోండి.

మీరు ఇప్పుడు చదువుకుంటున్న మోడరన్ చదువులలో కూడా ఈ విధానాన్నే ఉపయోగిస్తున్నారు.

**ఈ 4 ఆయుధాలను ఆధునిక భాషలో చెప్పుకోవాలి అంటే,**

✣ పద్మము అనేది "ధనశక్తి"కి సంకేతం.

అంచేత దానిని వనరుల సంయమనము, లేదా ధన సంయమనము అని చెప్పుకుంటాము.

✣ శంఖము "శబ్దాని"కి ప్రతీక. వాక్ సంయమనము.

✣ చక్రము "కాలాని"కి ప్రతీక. సమయ సంయమనము.

✣ గద "ఇంద్రియాల"కు ప్రతీక. ఇంద్రియ సంయమనము.

పూజ్య గురుదేవులు పండిత శ్రీరామ శర్మ ఆచార్య ఏవయితే మనం పాటించాల్సిన 4 సంయమాలని చెప్పారో, అవే ఇవి. అస్త్రం చేసే పని అదేకదా, నియంత్రణ చేస్తుంది.

✣ ఆ 4 సంయమాలను చేయగలిగే శక్తి మీకు ఈ ధ్యానంతో వస్తుంది.

అశ్వమేధ యజ్ఞంలో కూడా వీటిని పెడతాము.

✧ ధ్యానంలో వాటిని మీరు సమ చతురస్రాకారంలో ఉన్నట్టుగా చూడండి.

-- వీటిని మీరు ఎంత స్పష్టంగా ఊహించుకోగలిగితే దానికి అనుగుణంగా మీ కష్టాలు తొలగిపోతాయి.

-- ఆర్థికపరమైన, కాలపరమైన, వాక్పరమైన, ఇంద్రియపరమైన కష్టాలు మీకు ఉండవు.

✣ ఈ అస్త్రాలు మీ దగ్గర ఉంటే, కావలసిన పనిముట్లు ఉండటం వలన ఆటోమాటిగ్గా మీకు తగిన పరిస్థితులు,



వాతావరణాన్ని మీరు నిర్మించుకోగలుగుతారు.

శ్రీ విష్ణువు యొక్క ఈ చతుర్భుజ రూప ధ్యానం ఎవరు చేసుకుంటారో, వాళ్ళకి నిత్యావసరాలకి కావలసినటువంటి పరిస్థితులు గ్యారంటీగా ఏర్పడతాయి.

✣ ఈ చతుర్భుజ రూపాన్ని గోడకు తగిలించుకుని రోజూ ఒక 20 నిమిషాల పాటు చూసుకుంటూ ఉంటే మనస్సులో మీకు ఆ ముద్ర పడుతుంది.

✧ మీరు కూడా నీళ్ళల్లో పద్మం మీద నిలుచున్న పీతాంబరధారులులాగా,

-- నీలి వర్ణములో ఉన్న వాళ్ళలాగా,

-- ఆభరణాలు, కిరీటము, కిరీటములో నెమలి పింఛము ఉన్నవాళ్ళలాగా ఊహించుకుని,

ఆ ఆయుధాలు మీ 4 చేతులలో ఉన్నట్టుగా ఊహించుకుంటూ కూర్చోవడమే ఈ ధ్యానంలో మీరు చేయాల్సింది.

ఉత్తర గర్భంలో ఉన్న పరీక్షిత్తుని రక్షించింది ఈ ధ్యానమే. దీనితో అద్భుతమైన రక్షణ వస్తుంది. అలాగ రక్షణ పొందిన అనేక మందిని చూశాన్నేను.

శ్రీ ఇది చెప్పటానికి నాకు ఇన్ని రోజులు పెర్మిషన్ లేదు. అందుకే చెప్పలేదు. పెర్మిషన్ లేకపోతే ఏం చేయలేం.

☺ కానీ మొన్న మాయాపూర్, ఇస్కాన్ వాళ్ళ దగ్గరకి వెళ్ళినప్పుడు నీకు తెలిసింది చెప్పకపోవడం అనేది చాలా తప్పు అని అన్నారు కనుక ఇప్పుడు నేను చెప్పేస్తున్నాను.

ఇవి కాకుండా జగజ్జనని మహా యోగేశ్వరీ దేవి యొక్క 14 అస్త్రాలు ఉన్నాయి. వాటి గురించి తరవాత తెలుసుకుందాం.

శ్రీ ఈ విష్ణురూప ధ్యానంలో రూపంకంటే చేతుల్లో ఉన్న ఆయుధాలు ముఖ్యం.

అవి మీ ఆయుధాలుగా మారాలి.

రెండు, మూడు నెలల తరవాత మీవి అయిన ఆ ఆయుధాలను ఎలా ప్రయోగించాలో నేను చెప్తాను. అంత వరకు ఈ ధ్యానాన్ని రోజూ మీకు వీలున్నప్పుడల్లా 20 నిమిషాల పాటు చేసుకుంటూ ఉండండి.

స్వస్తి.

